## 289 వ అధ్యాయం

## ٢٨٩ - بَابُ مَا يَتَوَهَّمُ أَنَّهُ رِيَاءٌ وَلَيْسَ بِرِيَاءٍ

## కొన్ని విషయాలు ప్రదర్శనాబుద్ధితో చేస్తున్నట్లుంటాయి. వాస్తవానికి అవి ప్రదర్శనాబుద్ధి క్రిందికి రావు

١٦٢٣ - عَنْ أَبِي ذَرٍّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قِيلَ لِرَسُولِ اللهِ ﷺ: أَرَأَيْتَ الرَّجُلَ يَعْمَلُ الْعَمَلَ مِنَ الْخَيْرِ، وَيَحْمَدُهُ النَّاسُ عَلَيْهِ؟ قَالَ: «تِلْكَ عَاجِلُ بُشْرَى الْمُؤْمِنِ» رواه مسلم.

1623. హజ్రత్ అబూజర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)ను అడగటం జరిగింది, "మనిషి ఒక మంచి పని చేస్తుంటే తోటి మనుషులు అతన్ని పొగుడుతున్నారు. దాని గురించి మీ అభిప్రాయమేంటి? (అది కూడా ప్రదర్శనా బుద్ధి క్రిందికే వస్తుందా?)" అని. అందుకాయన, "(లేదు), అది విశ్వాసికి లభించే ముందస్తు శుభవార్త" అని చెప్పారు. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని బిర్ర్ ప్రకరణం)*

### ముఖ్యాంశాలు

మనిషి మనసులో ప్రదర్శనాబుద్ధి లేకపోయినా తాను చేస్తున్న మంచి పనుల్ని చూసి జనం పొగిడితే దానివల్ల ఎలాంటి ప్రమాదం లేదు. పైగా దాన్ని పరలోక జీవితంలో తనకు జరగబోయే సత్కారానికి ఇహలోకంలో ముందస్తుగా లభిస్తున్న శుభవార్తగా, జనుల నోట వెలువడుతున్న దైవిక సూచనగా భావించాలి. ప్రజల ప్రశంసలు, పొగడ్తల వల్ల చిత్తశుద్ధికి ఎలాంటి నష్టం ఉండదు. పైగా ఆ ఆచరణ దేవుని సన్నిధిలో సమ్మతించి ఆమోదించబడిందనటానికి జనుల పొగడ్తలే సాక్ష్యం మరియు నిదర్శమూను.